


ఇన్‌స్పెక్టర్ శంకరరావు హడావుడిగా అహోబలరావు ఇంటిముందు జీపు దిగాడు. అతని వెనకే ఓ సబ్ ఇన్‌స్పెక్టర్, ఇరు కానిస్టేబుల్స్ దిగారు. అహోబలరావు తమ్ముడు రంగారావు ఇన్‌స్పెక్టర్‌ను రిసీవ్ చేసుకొన్నాడు.

"మీరేనా ఫోన్ చేసింది" అని అడిగాడు శంకర్‌రావు... రంగారావును "అవును" అన్నాడు రంగారావు.

అహోబలరావు హైదరాబాద్‌లో భారీ ఎత్తున ప్లాస్టిక్ ఇండస్ట్రీని నెలకొల్పాలనే ఉద్దేశంతో భీమవరంలోని పొలాలు ఇతర ఆస్తులు అమ్ముకొని వచ్చేశాడు. ఫ్యాక్టరీ పనులు చురుకుగా పూర్తయ్యాయి. మరో నెల్లాళ్ళలో ముఖ్యమంత్రిచేత ఫ్యాక్టరీ ప్రారంభింపచేయటానికి సన్నాహాలు పూర్తి చేశాడు.

అలాంటి సమయంలో ఇప్పుడు అహోబలరావు ఇంట్లో అనుకోని, ఘోరం జరిగిపోయింది. ఆయన భార్య గాయత్రీదేవి చనిపోయింది. హత్యా, ఆత్మహత్యా ఎవరికీ తెలియదు. ఫ్యాన్‌కు చీర బిగించి మెడకు ఉరి తగిలించుకొన్నట్లు ఉంది ఆమె శవం.

ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు... గాయత్రీదేవి శవం ఉన్న గదిలోకి వచ్చాడు.

శవం ఫ్యాన్‌కు వేళ్ళాడుతోంది. ఫ్యాన్‌కింద వాలుక్కుర్చీ స్టూల్ ఉంది. స్టూల్‌మీద హైహీల్స్ ముద్రలు ఉన్నాయి. శవంకుడి కాలికి చెప్పు ఉంది. ఎడమకాలిచెప్పు గచ్చుమీద దూరంగా పడి ఉంది.

"నిస్సందేహంగా ఇది ఆత్మహత్యే" అనుకొన్నాడు శంకరరావు.

తరవాత అహోబలరావుతోనూ రంగారావుతోనూ మాట్లాడాడు. వాళ్ళు చెప్పిన విషయాలు రికార్డ్ చేసుకొన్నాడు. ఆ రోజున ఆ ఇంట్లో వాళ్ళిద్దరూ కాక గాయత్రీదేవి తమ్ముడు యతిరాజారావు కూడా ఉన్నాడు.

"మా అక్క నన్ను రమ్మని ఉత్తరం రాసింది. ఏం మాట్లాడాలను కొందో ఏమో! ఇంతలో ఇలా జరిగింది" అని బావురుమన్నాడు యతిరాజారావు. తరవాత "ఇదిగో ఈ ఉత్తరం చూడండి. మా అక్క చనిపోవటానికి ముందు రాసిపెట్టినట్లుంది ఆమెకు రోజూ రాత్రిపూట భగవద్గీత చదవటం అలవాటు. ఇంతక్రితమే ఆమె గదిలోకి వెళ్తే భగవద్గీతలోని 101...102 పేజీల మధ్య ఈ ఉత్తరం కనిపించింది" అంటూ ఓ ఉత్తరం శంకరరావుకు ఇచ్చాడు... యతిరాజారావు.

"నా మరణానికి ఎవరూ కారకులు కాదు. నా వ్యక్తిగతమైన సమస్యలను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొంటున్నాను మళ్ళీ జన్మంటూ ఉంటే అహోబలరావుకు భార్యగా మాత్రం పుట్టను. కాని ఆయన మాత్రం నా చావుకు కారణం కాదు" అని ఉంది... గాయత్రీదేవి రాసిందని శంకరరావు ఇచ్చిన ఉత్తరంలో!

ఆ ఉత్తరం చదివాక ఇన్‌స్పెక్టర్ శంకరరావు అహోబలరావుమీద అనుమానం వచ్చింది. అతనే ఆమెను ఏదేనాచేసి ఇలా నాటకం ఆడుతున్నాడా అని! ఎందుకైనా మంచిదని డిటెక్టివ్ మనోహర్‌కు ఫోన్ చేశాడు శంకరరావు.

ఆ రోజున డిటెక్టివ్ మనోహర్ అమెరికాలోని ప్రఖ్యాత ప్రైవేట్ డిటెక్టివ్ అసిస్టెంట్ జాన్ రీసాక్‌తో ఓ కేసు విషయంలో చర్చిస్తున్నాడు. ఆ సమయంలో అతను బయటకు పేరేపనిమీద వెళ్ళటానికి ఇష్టపడలేదు. కాని శంకరరావు మాట డిటెక్టివ్ మనోహర్ కొట్టి పారెయ్యలేదు. అందుకని



ఫోన్‌లోనే అన్ని విషయాలూ తెలుసుకోవాలనుకొన్నాడు మనోహర్.

"మాడు బ్రదర్! నేను నిజంగానే చాలా బిజీగా ఉన్నాను." అసలు ఏం జరిగిందో వివరంగా చెప్పు" అన్నాడు మనోహర్.

"అహోబలరావు భార్య ఆత్మహత్య చేసుకొంది. ఫ్యాన్‌కు చీరతో ఉరి పోసుకొని చనిపోయింది" అంటూ శవం ఏ రకంగా ఉందో, ఆ చుట్టుపక్కల ఏయే వస్తువులు ఎలా ఉన్నాయో చెప్పాడు. ఇన్‌స్పెక్టర్ శంకరరావు.

"అహోబలరావు వెర్షన్ ఏమిటి?" అని మనోహర్ అడిగితే "అతను గత నాలుగు రోజులుగా ఊళ్ళోలేడు. ఇవాళ ఉదయాన ఇంటికి వచ్చాడట! ఇంట్లోకి వెళ్ళిన వెంటనే హాల్లో గాయత్రీదేవి శవం ఫ్యాన్‌కు వేళ్ళాడుతూ కనిపించిందట! అప్పటికి ఆ ఇంట్లో ఉన్న అతని తమ్ముడు రంగారావు నిద్రలేవలేదట! గాయత్రీదేవి తమ్ముడు కూడా ఇంట్లోనే ఉన్నాడు కాని నిద్రలేవలేదుట! తాను తన భార్య శవాన్ని చూసి గట్టిగా అరిచేసరికి ఆ అరుపు విని వాళ్ళిద్దరూ తమ గదుల్లోంచి బయటకు వచ్చారట! అలా అని చెప్పాడు అహోబలరావు" అన్నాడు శంకరరావు.

"నీకు మిగతావాళ్ళ మాటల్లో కాని చేతల్లోకాని ఏమీ క్లూ దొరకలేదా?" అన్నాడు మనోహర్.

"యతిరాజారావు, రంగారావు చెప్పిన మాటల్లో నాకు ఏ క్లూ దొరకలేదు. గాయత్రీదేవి రోజూ రాత్రిపూట భగవద్గీత చదువుతుందట! నిన్నటి తేదీవేసి ఆమె రాసిన ఉత్తరం ఒకటి భగవద్గీతలో దొరికింది. యతిరాజారావే తెచ్చి ఇచ్చాడా ఉత్తరం. 101...102 పేజీలమధ్య ఆ ఉత్తరం ఉందట! కాని ఆ ఉత్తరంలో ఉన్న విషయాన్ని బట్టి నాకు అహోబలరావు మీద అనుమానంగా ఉంది. గాయత్రీదేవికి ఉత్తరంలో మళ్ళీ జన్మంటూ ఉంటే అహోబలరావుకు భార్యగామాత్రం పుట్టను. కాని ఆయన మాత్రం నా చావుకు కారణం కాదు. అని రాసింది" అని చెప్పాడు శంకరరావు. "శంకరరావు ఏమన్నాడు?" అని మనోహర్ అడిగితే "క్రితంరాత్రి గాయత్రీదేవి స్వయంగా అతనికీ, యతిరాజారావుకూ భోజనం పెట్టిందట! అహోబలరావుకు ఆడపిచ్చి ఉందట! రోజూ ఒకామెను ఇంటికి తీసుకువచ్చి మజాచేస్తున్నాడట! ఎంత చెప్పినా వినటం లేదట! గాయత్రీదేవి పేర ఉన్న ఆస్తంతా తన పేరుమీద రాసేస్తే అన్నిదురలవాట్లు వదిలేస్తానని అంటున్నాడట! కాని స్వతహాగా అహోబలరావు ఆస్తిపరుడే మరి! మరోనెలలో అతని ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించబోతున్నాడు కూడా" అని చెప్పాడు ఇన్‌స్పెక్టర్ శంకరరావు.

"నువ్వు అలాగే లైన్లో ఉండు" అని మనోహర్ ఓ సిగరెట్ వెలిగించి, కళ్ళు మూసుకొని తీవ్రంగా ఓ క్షణం ఆలోచించాడు. వెంటనే "శంకర్" శంకర్! నువ్వు ఆక్షణమే యతిరాజారావును అరెస్టుచెయ్! మిగతా వివరాలు అతన్నే అడుగు! విప్పండేహంగా అతను గాయత్రీదేవిని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించబోయాడు" అన్నాడు డిటెక్టివ్ మనోహర్.

"అదేమిటి? అతను హత్య చేశాడా? ఏమిటి ఆధారం?" అని ఇన్‌స్పెక్టర్ శంకరరావు అడిగితే ఆ క్లూ ఏమిటో చెప్పాడు మనోహర్! "అరే! నిజమేకదూ! నేను గమనించనే లేదు. థేంక్యూ బ్రదర్! నీలు చూసుకొనివచ్చి కలుస్తాను" అని ఫోన్ పెట్టేసి యతిరాజారావును అరెస్ట్ చేశాడు. శంకరరావు.

ఏ ఆధారంతో యతిరజారారావును అరెస్ట్ చేయమని డిటెక్టివ్ మనోహర్...ఇనస్పెక్టర్ శంకర్‌రావుతో చెప్పాడు" మీ సమాధానం వారంరోజుల్లోగా 'పల్లకి' వార పత్రికకు పంపండి.

జాన్‌రెరెడ్ ముందుగానే రివాల్వర్లు ఇచ్చేసి, ఆ తరవాత డిటెక్టివ్‌తో చెక్‌చేయించుకొన్నారు. అప్పుడు కూడా ఏమీ ఇండికేషన్ రాలేదు. కాని గజానన్ దేశాయ్ తెలివిగా ...డిటెక్టర్‌తో చెక్ చేయించుకొని అక్కడి నుంచి ఇవతలకు వచ్చి ఓ రివాల్వర్‌ను సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఇచ్చేశాడు. కాని అతని దగ్గర రెండు ఉన్నాయి. రెండు రివాల్వర్లయినా ఒక రివాల్వరయినా మెటల్ డిటెక్టర్ ఒకే విధంగా ఇండికేషన్ ఇస్తుంది కనుక... అతను డిటెక్టర్‌పై ఉండగా అక్కడినుంచి ఇవతలకు వచ్చి ఓ రివాల్వర్‌ను సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఇచ్చేసి రెండో రివాల్వర్‌ను లోపలికి తీసుకు వెళ్ళగలిగాడు.

## మేడ్ ఫర్ ఈచ్ అదర్



ప్రేక్షకుల నుండి రోజుకు కొన్ని వేల ప్రశంసా పుత్తరాలందుకుంటున్న జుహిచావ్లా, అమీర్‌ఖాన్‌లు అదనంగా సెక్రటరీలను ఏర్పరుచుకున్నారు ఉత్తరాలను పరిశీలించటానికి. ఉత్తరాలేకాక టెలిగ్రాంలు, ఫోనుకాల్స్ ఆ అపూర్వమైన జోడీకు ఊపిరి సలపనీయటం లేదని 'ఖయామత్ సే ఖయామత్ తక్' జంట చెపుతున్నారు.

## కూతుర్లాంటిదాన్ని



"నాకు, దర్శకుడు తాతినేని రామారావుగారికి అక్రమసంబంధం అంటగట్టారు. నాకంటే వయసులో ఎంతో పెద్దవాడయిన ఓ వ్యక్తితో నేనెలా సంబంధం ఏర్పరుచుకుంటాను? ఆయన నాకు గురువు. తండ్రిలాంటివారు. ఆయన నన్ను స్వంత కూతుర్లా చూసుకుంటారు.

## 30.6.88 డిటెక్టివ్ మనోహర్ క్లూ

మెటల్ డిటెక్టర్ ఏ మనిషి దగ్గర ఉండి ఉన్న లోహపు సామానునైనా పసిగట్టి ఇండికేషన్ ఇస్తుంది. ఒక రివాల్వర్ దగ్గరున్నా, రెండు ఉన్నా అది ఒకేలా సంకేతాలు వెలువరిస్తుంది. మైఖేల్‌పాల్... డిటెక్టర్ పై నిలబడే తన దగ్గరున్న రివాల్వర్ ఇచ్చేశాడు. అంటే అతని దగ్గర మరొకటి ఉంటే డిటెక్టర్ మళ్ళీ ఇండికేషన్ ఇచ్చేది. కాని ఇవ్వలేదు.

### విజేతలు

1. టి.అర్జున్,ఇం.నెం.డి...825, పి.ఎ.కాలనీ, మన్నుగూరు... 507 125.

2. కె.రామచంద్రరావు
ఎన్.ఐ.ఎన్.డివిజన్.కె.పి.ఒ.
డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
పోర్టు ఏరియా, డ్రెడ్జిహవున్,
విశాఖపట్నం... 35.

3. పి.హెచ్.గోవిందం,
2...1... 277
ప్రగతినగర్,
పెద్దపల్లి... 505 172

4. పి.హెచ్.కామేశ్వరి,
ఇం.నెం.24...37,
వెంకటాపురం,
సికింద్రాబాద్... 15

5. పి.శైలజ
నాటరాఫ్ పి.వెంకటరత్నం చెట్టి
క్రిష్ణావిల్,
రొంపిచర్ల... పోస్ట్,
చిత్తూరుజిల్లా